VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers


# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 78

పేజీలు : 4 వెల రూ.4/-


Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

బుధవారం 30 జూలై 2025


## డేటా సెంటర్ల ఏర్పాటుకు ఏపీ అనుకూలం

- అమరావతి క్వాంటం వ్యాలీ ప్రయోజనాలు అందుకోండి
- సింగపూర్ లోని పారిశ్రామికవేత్తల రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు






**సింగపూర్,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రత్యేకించి విశాఖలో దీనికి అవసరమైన ఎకో సిస్టం ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. సింగపూర్ లో మూడో రోజు పర్యటిస్తున్న సీఎం ఆ దేశ పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతి నిధులతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు సింగపూర్‌లోని ప్రముఖ కంపెనీల సీఈఓలు, ప్రతినిధులు హాజరయ్యారు. మొత్తం 41 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు హాజరై తమ అభిప్రాయాలను తెలియచేశారు. డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలోనే గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు తెలియచేశారు. అలాగే టీసీఎస్, కాగ్నిజెంట్ సహా వివిధ ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖలో తమ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాయని వివరించారు. అలాగే దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని.. 2026 జనవరి నాటికి ప్రారంభమయ్యే క్వాంటం వ్యాలీ ఎకో సిస్టంలో సింగపూర్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అవకాశముందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు ప్రయోజనాలను సింగపూర్ కంపెనీలు పొందటంతో పాటు పరిశోధనలకూ ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూలంగా 20కి పైగా పాలసీలను అమలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. పారిశ్రామిక అనుకూల విధానాలతో పాటు పెట్టుబడులకు ఉన్న అవకాశాలను రౌండ్ టేబుల్ వేదికగా ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి.నారాయణ, ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## కరేడు భూసేకరణలో కీలక పరిణామం

- కరేడు రైతులతో జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశం
- నష్టపరిహారం పెంపు విషయంపై కలెక్టర్ అధ్యక్షతన రైతులతో సుధీర్ఘ చర్చలు
- రైతులు, కందుకూరు ఎమ్మెల్యే సమక్షంలో చర్చలు సఫలం




**కందుకూరు,కలంకౌంటర్ :** కరేడు భూసేకరణ విషయంలో కీలకమైన పరిణామం చోటుచేసుకుంది. సోమవారం కరేడు రైతులతో నెల్లూరులో జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశం అయ్యింది. చట్ట ప్రకారంగా ఎకరాకు 12.5 లక్షలు నష్టపరిహారం ఉండగా సుధీర్ఘ చర్చల అనంతరం ప్రతి ఎకరానికి రూ.20 లక్షలు చెల్లించేందుకు ఏపీఐఐసీ అంగీకారం తెలిపింది. హార్టికల్చర్ , ఆక్వకల్చర్ వున్న భూములకు అదనంగా రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షలు నష్టపరిహారం చెల్లించేందుకు ఒప్పందం కుదిరింది. బహిరంగ మార్కెట్ ధర కంటే ఈ ధర దాదాపు రెట్టింపు అని చెప్పవచ్చు. చట్ట ప్రకారం వచ్చే ధరను రైతులు అంగీకరించక పోవడంతో ఏపీఐఐసీ దిగివచ్చి చివరకు అంగీకరించింది. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రైతులకు మేలు చేయాలనే ప్రయత్నం ఫలించింది. ఏపీఐఐసీ నుండి రైతులకు అధిక ధరను ఇప్పించడంలో కీలక భూమికను పోషించారు. పెంచిన నష్టపరిహారంతో కరేడు రైతుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. పరిశ్రమ కోసం భూములు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్న రైతాంగానికి భూములు ఇస్తామని అంగీకార పత్రం ఇచ్చిన వారంలో రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. భూములు కోల్పోతున్న రైతుల కుటుంబాలలో ఉద్యోగ అవకాశం కల్పనకు హామి ఇచ్చారు. కౌలు రైతులకు విషయంలో ప్రభుత్వం ప్రతేక దృష్టిని సారించింది. భూసేరణతో ఉపాధి కోల్పోతున్న నేపథ్యంలో కౌలు రైతుల కుటుంబాలకు అండగా ఉండాలని నిర్ణయించారు. కౌలు రైతుల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వనున్నారు. ఈ పరిణామం కరేడు గ్రామంతో పాటు మిగిలిన గ్రామాలలో తీవ్ర చర్చ నడుస్తుంది. భారీ మెత్తంలో నష్టపరిహారం, ఉద్యోగాలు దక్కనుండటంతో కరేడు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నష్టపరిహారం పెంపు సాధించడంలో రైతులు అందరి సమిష్టి విజయంగా భావిస్తున్నారు.

## ఆపరేషన్ సిందూర్ తర్వాత మాస్టర్‌మైండ్‌కు నిద్ర పట్టడం లేదు : మోదీ

### -ఆపరేషన్ సిందూర్ రూపంలో పాక్ భారీ మూల్యం చెల్లించుకుంది : మోదీ



**న్యూఢిల్లీ, కలంకౌంటర్ :** ఆపరేషన్ సిందూర్ ఇప్పటికీ ఉగ్రదాడుల మాస్టర్‌మైండ్‌కు నిద్రలేని రాత్రులు ఇస్తోందని ప్రధాని అన్నారు. లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో పాల్గొన్న ప్రధాని, త్రివిధ దళాల సంయుక్త కార్యాచరణ పాక్‌ను కోలుకోలేకుండా చేసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ రూపంలో పాక్ భారీ మూల్యం చెల్లించుకుందన్నారు. పాక్ అణ్వస్త్ర బ్లాక్ మెయిలింగ్‌లకు కాలం చెల్లిందన్నారు. ఉగ్రవాదంపై భారత్ పోరును ఎవరూ అడ్డుకులేరని ప్రధాని స్పష్టం చేశారు. "భారత్ ఏదో పెద్ద చర్య చేపడుతుందని పాక్ సైన్యానికి అర్థమైంది. నిర్దేశిత లక్ష్యాలపై 22 నిమిషాల్లో ఏప్రిల్ 22కి దాడికి మన సైన్యం ప్రతీకారం తీర్చుకుంది. పాకిస్థాన్ అణ్వాస్త్ర బెదిరింపులను అవాస్తవాలని నిరూపించాం. అణ్వాస్త్ర బెదిరింపులు చెల్లవని, అలాంటి బెదిరింపులకు తలొగ్గదని భారత్ నిరూపించింది. అప్పుడు ఉగ్రవాదుల మాస్టర్‌మైండ్ నిశ్చితంగా ఉండేవాడు. నాకు ఏమి కాదు అనే

- 2లో







# మంత్రి కందుల దుర్గేష్ ను సత్కరించిన సుమన్ బాబు



**తిరుపతి,కలంకౌంటర్ :** తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుపతి కి విచ్చేసి తిరుగు ప్రయాణంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం, సినిమాటోగ్రఫీ, సాంస్కృతిక శాఖల మంత్రి కందుల దుర్గేష్ ను మంగళవారం తిరుపతి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి సుమన్ బాబు తిరుచానూరు పద్మావతి అమ్మవారి దేవస్థానం సన్నిధిలో మర్యాదపూర్వకంగా కలసి వారిని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ క్రమంలో.. జనసేన పార్టీ నేతలు సుధాకర్, సుమంత్, పవన్ కుమార్ మరియు ఏపీ టూరిజం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వక కలయిక



**బాపట్ల,కలంకౌంటర్ :** బాపట్ల జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ ను మంగళవారం బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసారు.

# మహిళల చెస్ టోర్నమెంట్ విజేత వేములపల్లి శ్రేయ

● రూ.35,000 విలువైన డిజిటల్ చెస్ బోర్డు అందజేసిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్



**విజయవాడ,కలంకౌంటర్ :** పెనమలూరు మండలం కానూరులోని శ్రీ కృష్ణ రుద్ర మెడికల్ అకాడమీలో రెండు రోజులపాటు జరిగిన మహిళల చెస్ టోర్నమెంట్‌లో వేములపల్ల శ్రేయ విజేతగా నిలిచింది. మహిళల ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్‌ను పురస్కరించుకుని శ్రీకృష్ణ రుద్ర మెడికల్ అకాడమీలో రెండు రోజులపాటు నిర్వహించిన ఈ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో మూడు పాయింట్లు సాధించి మొదటిస్థానంలో నిలిచిన వేములపల్లి శ్రేయకు పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ రూ.35 వేలు విలువైన డిజిటల్ చెస్ బోర్డును బహుమతిగా అందజేశారు. రెండు రోజులపాటు నిర్వహించిన చెస్ పోటీలకు ఔత్సాహిక చెస్ మహిళా క్రీడాకారుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ, చెస్, ఇతర మేధో క్రీడలనువ అభ్యసించాలని క్రీడాకారులకు సూచించారు. ఇదిలావుండగా, ఈ టోర్నమెంట్‌లో కె హేశ్రిత రెండవ స్థానాన్ని పొందగా, వై అవిష్క, కె పావనిక సంయుక్తంగా మూడవ స్థానాన్ని పంచుకోగా, జి అన్వి నాల్గవ స్థానంలో నిలిచారు. చదరంగంలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించినందుకు, యువ ప్రతిభలో ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందించినందుకు ఈ టోర్నమెంట్‌ను నిర్వహించడంపై పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తాడేగడప మునిసిపాలిటీ 27వ వార్డు అధ్యక్షుడు వేములపల్లి సోమశేఖర్, శ్రీ కృష్ణ రుద్ర మెడికల్ అకాడమీ డైరెక్టర్ మోదుకూరి వీరయ్య చౌదరి హాజరయ్యారు.

# జన్మ దిన శుభాకాంక్షలు



**అద్దంకి,కలంకౌంటర్ :** రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు మురళీ కృష్ణ గుప్తా జన్మదినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య సంఘం నాయకులు.

# సింగపూర్ లో కొనసాగుతున్న సీఎం చంద్రబాబు బృందం పర్యటన

● అమరావతి స్మార్ట్ సిటీ నిర్మాణంపై మంత్రి నారాయణ అధ్యయనం ● డెల్ టెక్నాలజీస్ ప్రతినిధులతో మంత్రి నారాయణ సమావేశం.







**సింగపూర్,కలంకౌంటర్ :** అమరావతి నిర్మాణంలో పలు అంశాల్లో సింగపూర్ మోడల్ ను ఫాలో అవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది.ఇప్పటికే రాజధాని మాస్టర్ ప్లాన్ సింగపూర్ ప్రభుత్వం అందించింది...దీంతో పాటు ఏపీలో సుస్థిర పట్టణాభివృద్ధి సాధించేందుకు అవసరమైన అంశాలపై మంత్రి నారాయణ సింగపూర్ లో అధ్యయనం చేస్తున్నారు...సీఎం చంద్రబాబుతో పాటు సింగపూర్ వెళ్లిన మంత్రి నారాయణ....అక్కడి పలు ప్రాంతాలను సందర్శించారు..మంగళవారం ఉదయం సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుతో కలిసి పుంగోల్ పాయింట్ కేవ్ టౌన్ షిప్ ను మంత్రి నారాయణ సందర్శించారు..పుంగోల్ పాయింట్ కేవ్ సింగపూర్ లోని మొట్టమొదటి ఎకో టౌన్...సముద్ర తీరం లో స్మార్ట్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్,గ్రీన్ మొబిలిటీ,కమ్యూనిటీ కేంద్రంగా నిర్మించిన భారీ హౌసింగ్ ప్రాజెక్ట్ ఇది...సుస్థిర పట్టణాభివృద్ధిలో నూతన విధానాలను పబ్లిక్ హౌసింగ్ కు అనుసంధానం చేయడానికి అవసరమైన వివరాలను మంత్రి నారాయణ అడిగి తెలుసుకున్నారు..భవిష్యత్తులో అమరావతి స్మార్ట్ సిటీలో ఇంటిగ్రేటెడ్ టౌన్ షిఫ్ అభివృద్ధికి,వాతావరణ అనుగుణమైన ఇళ్ల నిర్మాణాలు,స్మార్ట్ వాటర్ మేనేజ్ మెంట్ కు సంబంధించిన అంశాలను మంత్రి నారాయణ అధ్యయనం చేసారు.పుంగోల్ పాయింట్ కేవ్ హౌసింగ్ ప్రాజెక్ట్ నిర్మాణంలో తీసుకున్న పలు అంశాలను అమరావతి నిర్మాణంలో ఉపయోగపడతాయని మంత్రి నారాయణ అన్నారు. సింగపూర్ లోని డెల్ టెక్నాలసీస్ కార్యాలయాన్ని మంత్రి నారాయణ సందర్శించారు..అమరావతి స్మార్ట్ సిటీని బ్లూ - గ్రీన్ సిటీగా నిర్మించాలని ఇప్పటికే ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది...దానికి తగినట్లుగానే మాస్టర్ ప్లాన్ కూడా రూపకల్పన చేసి నిర్మాణాలు చేస్తుంది ప్రభుత్వం...అయితే అమరావతిలో నిర్మాణాల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,ఇతర నగరాలతో పోటీపడేలా నిర్మాణంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై డెల్ టెక్నాలజీస్ ప్రతినిధులు మంత్రి నారాయణకు వివరించారు.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు - మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి





**తిరుపతి/తిరుమల,కలంకౌంటర్ :** రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం ఉదయం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అర్చన సేవలో మంత్రి దుర్గేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాప వినాశనం వెళ్లే దారిలో జాపాలి తీర్థం, వేణుగోపాల స్వామి ఆలయాన్ని మంత్రి దుర్గేష్ సందర్శించారు. ఈ సందర్భంగా తిరుమలలో శ్రీవారి సేవకు విచ్చేసిన నిడదవోలు వాసులు మంత్రి కందుల దుర్గేష్ ను కలిసి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మధ్యాహ్నం తిరుపతి చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ ఏర్పేడు మండలం గుడిమల్లం గ్రామంలోని పురాతన శ్రీ పరశు రామేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ప్రసిద్ధ శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేళ తాళాలు, వేదమంత్రోచ్ఛరణల మధ్య ఆలయ అధికారులు మంత్రి కందుల దుర్గేష్ కు ఘన స్వాగతం పలికారు.. ఆ తర్వాత శ్రీనివాస మంగాపురం లోని కళ్యాణ వెంకటేశ్వర స్వామిని, శ్రీ పద్మావతి అమ్మవారిని కుటుంబ సమేతంగా భక్తి శ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ అధికారులతో పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అంశాలపై చర్చించారు.. త్వరలోనే ఆయా ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

# అలిపిరి - జూపార్కు మార్గంలో వ్యర్థాలు వేయకుండా చర్యలు చేపట్టండి - కమిషనర్ ఎన్.మౌర్య






**తిరుపతి,కలంకౌంటర్ :** అలిపిరి నుండి జూ పార్కు వెళ్ళే మార్గంలో రోడ్డు పక్కన ఎటువంటి వ్యర్థాలు వేయకుండా తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ అధికారులను కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. అలిపిరి నుండి చెర్లోపల్లి వరకు వెళ్ళే మార్గాన్ని మంగళవారం నగరపాలక సంస్థ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. అలిపిరి నుండి జూ పార్కు వరకు రోడ్డుకు ఇరువైపులా చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలు ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అలిపిరి నుండి జూ పార్కు వరకు భవన నిర్మాణ వ్యర్థాలు, ఆహార పదార్థాల వ్యర్థాలను వేయడం వలన కుక్కలు, వన్య ప్రాణులు వస్తున్నాయని అన్నారు. దీంతో చిరుత పులులు వంటివి రోడ్లపైకి రావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. అలిపిరి నుండి రోడ్డు పక్కన ఎక్కడా వ్యర్థాలు వేయకుండా సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో ప్రత్యేకంగా సిబ్బందితో పెట్రోలింగ్ ఏర్పాటు చేసి వ్యర్థాలను వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని అన్నారు. రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించి, పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, డీసీపీ ఖాన్, డి.ఈ. మధుబాబు, ఏసిపి బాలాజి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# బండారు దత్తాత్రేయను కలిసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

● ఆగస్ట్ 4వ తేదీ హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో జరిగే మండలి వెంకట కృష్ణారావు శతజయంతి సభకు విచ్చేయనున్న దత్తాత్రేయ





**హైదరాబాద్,కలంకౌంటర్ :** అవనిగడ్డ ఎమ్మెల్యే, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, ఏపీ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ మంగళవారం హైదరాబాదులో హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిశారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ, తన తండ్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలు ఆగస్టు 4వ తేదీ నుంచి ఏడాది పాటు నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. ఆగస్ట్ నాలుగో తేదీ హైదరాబాద్ త్యాగరాయ గానసభలో కిన్నెర ఆర్ట్స్ థియేటర్ నిర్వహణలో ఏర్పాటు చేసిన మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకల ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా విచ్చేయటానికి అంగీకారం తెలిపారు. దివిసీమ ఉప్పెన సమయంలో సహాయక చర్యలు, దివిసీమ పునర్నిర్మాణంలో మండలి వెంకట కృష్ణారావు కృషిని, ఆ సమయంలో తాను దివిసీమకు వచ్చి చేసిన సేవలను దత్తాత్రేయ స్మరించుకున్నారు. ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ ద్వారా తెలుగు భాష అభివృద్ధికి మండలి వెంకట కృష్ణారావు చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. ఈ సందర్భంగా తాను రచించిన "ప్రజల కథే నా ఆత్మ కథ" పుస్తకాన్ని దత్తాత్రేయ బుద్ధప్రసాదుకు బహుకరించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ ఆయనను ఘనంగా సత్కరించారు.

# ఏపీలో శాంతి భద్రతలపై వైయస్సార్‌సీపీ ఎంపీ గురుమూర్తి ఆందోళన

● లోక్ సభలో రూల్ 377 ద్వారా కేంద్రం దృష్టికి మిథున్ రెడ్డి అక్రమ అరెస్టు అంశం



**న్యూ ఢిల్లీ,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్‌లో క్షీణించిన శాంతి భద్రతల అంశాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మద్దిల గురుమూర్తి మంగళవారం మేటర్ అండర్ రూల్ 377 ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలు క్షీణించాయని, పరిస్థితి విషమంగా మారిందని, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రమాదకరమైన దాడి జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఇందుకు ఉదాహరణగా ఈ సమావేశాలలో తనతో పాటు ఉండాల్సిన తన సహచరుడు, రాజంపేట ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పి.వి.మిథున్ రెడ్డిని అక్రమ కేసులో అరెస్టు చేయడం గురించి ప్రస్తావించారు. ఇదొక్క సంఘటనే కాదని, ఇవన్నీ కుట్రల శ్రేణిలో భాగమని సభ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడం, ప్రభుత్వంపై విమర్శలు చేసిన వారిని బెదిరించడం, పోలీసు యంత్రాంగాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం, ఇవన్నీ రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా జరుగుతున్న చర్యలుగా భావించాలని ఎంపీ మద్దిల గురుమూర్తి కోరారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరచడం మాత్రమే కాకుండా, న్యాయం, సమానత్వం, ప్రాతినిధ్య పరంగా పాలన అనే సూత్రాల ఉల్లంఘన అని ఆయన పేర్కొన్నారు. ఈ చర్యలన కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, రాజ్యాంగం అమలులో ఉండేలా చర్యలు తీసుకోవాలి ఎంపీ కోరారు.

# ఆటో మ్యుటేషన్ తో ఆస్తి మార్పు సులభతరం.

● బంగారు కుటుంబాల ఎంపికలో పారదర్శకంగా ఉన్నాం - కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి,కలంకౌంటర్ :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆటో మ్యుటేషన్ తో ఆస్తి మార్పు సులభతరం అవుతోందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. మంగళవారం కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ నగరంలో ఏదైనా ఆస్తులు కొనుగోలు చేసిన తరువాత వారి పేర్లపై మార్చుకునేందుకు ఆఫీసు ల చుట్టూ తిరిగే పని లేకుండా ప్రభుత్వం నూతన విధానం తీసుకు వచ్చినదని అన్నారు. ఈ విధానం వలన స్థలం రిజిస్ట్రేషన్ చేసుకున్న తరువాత ఆస్తి వివరాలు, పన్నుల నమోదు ఆస్తి పన్నుల్లో ఆటోమేటిక్ గా మారుతాయని అన్నారు. ఈ విధానాన్ని ఆగస్టు 1 వ తేదీ నుండి అమల్లోకి వస్తుందని అన్నారు. మునిసిపల్ కార్యాలయంలో మ్యుటేషన్ చేసేందుకు సమయం పడుతుందని ఈ విధానం ద్వారా త్వరగా పూర్తి అవుతుందని అన్నారు. తప్పు రికార్డులు లేకుండా సక్రమంగా ఆన్లైన్ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమం అయిన p4 పథకాన్ని విజయవంతంగా నిర్వహించనున్నామని అన్నారు. బంగారు కుటుంబాల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని అన్నారు..మార్గదర్శకులు కూడా ఎంతో ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అన్ని పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళుతున్నామని అన్నారు.

# ఆపరేషన్ సిందూర్ తర్వాత మాస్టర్‌మైండ్‌కు నిద్ర పట్టడం లేదు : మోదీ

(మొదటిపేజీ తరువాయి)

భావనలో ఉండేవాడు. కానీ, ఇప్పుడు పరిస్థితులు మారాయి. దాడులు తర్వాత మాస్టర్‌మైండ్‌కు నిద్ర పట్టడం లేదు. భారత్ వస్తే అంతం చేసే వెళుతుందని వారికి తెలుసు. ఇక్కడ విదేశాంగ విధానంపైన మాట్లాడారు. ఈ సభలో నేను స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. ప్రపంచంలో ఏ దేశం కుడా భారత్ తన రక్షణపై చర్యలు తీసుకోకుండా అడ్డుకులేదు. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన క్రూరమైన ఘటన దేశాన్ని హింసాకాండలోకి నెట్టడానికి చేసిన ప్రయత్నమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అమాయక ప్రజలను, మతం అడిగిన తర్వాత ఉగ్రవాదులు కాల్చి చంపిన విధానం, క్రూరత్వానికి పరాకాష్టగా అభివర్ణించారు. భారత్‌లో అల్లర్లను వ్యాప్తి చేయడానికి చేసిన కుట్ర అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులను మట్టిలో కలిపినందుకు భారత్? విజయోత్సవాలు చేసుకుంటోందని అన్నారు. 140 కోట్ల భారత ప్రజలు ఐక్యత, ఇచ్ఛాశక్తి ఫలాలతో విజయోత్సవాలు జరుపుకుంటోందని ఆయన లోక్?సభలో వివరించారు. తాను ఎప్పుడూ భారత ప్రజల పక్షాన నిలబడతానని అన్నారు.

# హోంగార్డ్స్ సంక్షేమానికి ఉన్నతాధికారులతో చర్చించి, చర్యలు చేపడతాం - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం,కలంకౌంటర్** : విశాఖపట్నం రీజియన్ హెరీంగార్డు కమాండెంట్ గా ఇటీవల బాధ్యతుల చేపట్టిన ఎ.జోషి తొలిసారిగా జిల్లాకు విచ్చేసి, మర్యాద పూర్వకంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ను జిల్లా పోలీసు కార్యాలయంలో కలిసి, పూల మొక్కను అందజేసారు. అనంతరం, హెరీంగార్డ్సు సంక్షేమంకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తో చర్చించగా, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి, పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామ న్నారు. అనంతరం, హెరీంగార్డ్సు కమాండెంట్గా బాధ్యతలు చేపట్టిన ఎ.జోషికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – విధి నిర్వహణలో హెరీంగార్డు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, బస్సు పాస్ ల జారీ, హెల్త్ పాలసీ వంటి అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి, హెరీంగార్డ్సు సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. హెరీంగార్డుల వ్యక్తిగత ఆరోగ్యంపట్ల శ్రద్ధ పెట్టాలని, ప్రతీ రోజూ తమ శారీరక సామర్థ్యంను మెరుగుపర్చేందుకు యోగా, వాకింగు చేయాలన్నారు. ఆకస్మికంగా సంభవించే అనారోగ్య సమస్యలను అధిగమించేందుకు, అవసరమైన అత్యవసర వైద్యాన్ని కార్పొరేట్ ఆసుపత్రిలో పొందేందుకు తప్పనిసరిగా హెల్త్ పాలసీ తీసుకోవాలన్నారు. విశాఖపట్నం రీజియన్ హెరీంగార్డ్సు కమాండెంట్ ఎ.జోషి మాట్లాడుతూ – జిల్లా పోలీసుశాఖలో పని చేస్తున్న హోంగార్డుతో సమావేశమై, విధి నిర్వహణలో హెరీంగార్డులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను హోంగార్డు కుటుంబాలకు వర్తింపజేయాలని, విధి నిర్వహణలో ఒక ప్రాంతం నుండి వేరే ప్రాంతానికి ప్రయాణించేందుకు బస్ పాస్ వంటి సౌకర్యాలను కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరగా, ఉన్నతాధికారుల దృష్టిలోకి తీసుకొని వెళ్ళి, పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా హోంగార్డ్సు నిర్వహించిన పరేడ్ ను కమాండెంట్ పరిశీలించారు. ఏక్సిస్ బ్యాంకు అమలు చేస్తున్న హెల్త్ ఇన్సూరెన్సును గురించి, కల్పిస్తున్న సౌకర్యాలను బ్యాంకు ఉద్యోగులు హెరీంగార్డ్సుకు వివరించారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టరు ఆర్.రమేష్ కుమార్, ఆర్ఎస్ఐ ముబారక్ అలీ, హెరీంగార్డ్సు ఇన్చార్జ్ హెచ్సీలు రాజు, శ్రీనివాసరావు, హెరీంగార్డ్సు పాల్గొన్నారు.

# శ్రావణమాసం నాగుల పంచమి

- ఒకరోజు స్వామి వారి సేవా టికెట్లు ఆదాయం 14 లక్షలు
- పర్యవేక్షించిన ఆలయ డిప్యూటీ కమిషనర్





**మోపిదేవి,కలంకౌంటర్** : ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం శ్రావణమాసం మంగళవారం నాగ పంచమి పురస్కరించుకుని భక్తులతో కిటకిటలాడింది. సుదూర ప్రాంతాల నుండి వేకువ జామునే విచ్చేసిన భక్తులు స్వామివారికి మొక్కుబడులు చెల్లించుకుని, స్వామివారి నాగపుట్టలో పాలు పోసుకుని స్వామివారికి అభిషేకాలు మరియు మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయ ఆవరణలో వెనుక మండపంలో సర్ప దోష నివారణ పూజలు నిర్వహించారు. వివాహం కాని వారు సంతానం లేని వారు ఉద్యోగం కోసం వ్యాపార అభివృద్ధి కోసం దోష నివారణకు భక్తులు సర్ప దోష (రాహు కేతు) పూజ నిర్వహించారు. 415 టికెట్లు ద్వారా భక్తులు దోష పూజలు నిర్వహించారు. ఉదయం తొలి పూజ (సుప్రభాతం) 18 టిక్కెట్లు ద్వారా స్వామివారికి సుప్రభాతం చేయించుకున్నారు. ఒక్కో టికెట్ 1,116/- రూపాయిలు తో సుప్రభాతం చేయించుకున్నారు. మహన్యాస పూర్వక రుద్రాభిషేకం 474 టికెట్ల ద్వారా భక్తులు చేయించుకున్నారు. ఒక టికెట్టు 750/- రూపాయలు తో ఈ మహన్యాస రుద్రాభిషేకం చేయించుకున్నారు. స్వామి వారి శాంతి కళ్యాణం 111 టికెట్లు తో భక్తులు ఒక్కో టికెట్ ధర 1250 తో శాంతి కళ్యాణం చేయించుకున్నారు. అలాగే అక్షరాభ్యాసం, నామకరణం, అన్నప్రాసన, పాల పొంగళ్ళు, చెవి కొట్టి పోగులు, తలనీలాలు, వాహన పూజ ప్రజల పూజా కార్యక్రమాలను భక్తులు చేయించుకున్నారు. నాగ పంచమి పురస్కరించుకుని శ్రావణమాసం మంగళవారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో స్వామివారి ఒక్కరోజు ఆదాయం 14 లక్షల రూపాయలు వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు. అలాగే స్వామివారి ఆలయంలో ప్రతిరోజు జరిగే నిత్య అన్నదానానికి భక్తులు విరాళాలు సమర్పించారు. సుమారుగా ఒక్కరోజే లక్ష 82,000 రూపాయలు వచ్చాయి. సుమారుగా మంగళవారం ఒక్కరోజే 5000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు బుద్ధు పవన్ కుమార్ శర్మ , సతీష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ గణపాటి నవుటూరి విశ్వనాథ్ సుబ్రహ్మణ్య శర్మ, మణిదీప్ లు ,అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు కూలింగ్ వాటర్ అందించడం తోపాటు చిన్న పిల్లలకు పాలు ఆలయ అధికారులు అందించారు.

# విద్యార్థినులకు స్వీయ రక్షణ మెళుకవలు నేర్పించేందుకు శిక్షణ - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగరం,కలంకౌంటర్** : విజయనగరం జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినులకు స్వీయ రక్షణ మెళుకువలు నేర్పించేందుకు ప్రత్యేకంగా ఒక మహిళా శిక్షకురాలిని నియమించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. స్వీయ రక్షణ మెళుకవలు నేర్పించేందుకు శార్వాణి పోలీసు వెల్ఫేర్ ఆంగ్ల పాఠశాలలో నిర్వహించిన శిక్షణ శిబిరానికి జిల్లా ఎస్పీ హాజరై, శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ – విద్యార్థినులపై జరిగే దాడులు, ఈవ్ టీజింగు, ఆకతాయిల వేధింపులు, లైంగిక దాడులను ప్రతిఘటించి, వారి దాడులను త్రిప్పి కొట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రతీ పాఠశాల, కళాశాలలోను చదువుతున్న విద్యార్థినులకు తమను తాము రక్షించుకొనేందుకు కొన్ని స్వీయ రక్షణ టెక్నిక్స్ ను నేర్పాలని నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగా ప్రత్యేకంగా రాధ అనే మహిళా శిక్షకురాలిని జిల్లా పోలీసుశాఖ నియమించిందన్నారు. ఈ శిక్షకురాలు పాఠశాలల్లోని వ్యాయామ ఉపాధ్యాయులకు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ను ముందుగా నేర్పించి, వారి సహకారంతో అన్ని పాఠశాలల్లోని విద్యార్థినులకు వాటిని నేర్పించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ తరహా శిక్షణతో విద్యార్థినుల్లో ఆత్మన్యూనత భావంను పోగొట్టి, తమను తాము రక్షించేందుకు అవసరమైన ఆత్మ విశ్వాసం, ధైర్యం వస్తుందని, తద్వారా తమను రక్షించేందుకు ఎవరి కోసం వేచి చూడకుండా తామే వారిని ప్రతిఘటించి, రక్షించుకోవచ్చునన్నారు. ఈ శిక్షణ కోసం ఉపాధ్యాయులు కూడా ప్రాధాన్యతనివ్వాలని కోరారు. ప్రస్తుతం మహిళల రక్షణ కోసం జిల్లాలో ఐదు శక్తి టీమ్స్ పని చేస్తూ, విద్యార్థినులు, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాల పట్ల, శక్తి (ఎస్.ఓ.ఎస్) యాప్ పట్ల, యాప్ వినియోగిస్తూ పోలీసుల సహాయంను



ఏవిధంగా పొందవచ్చునో వివరిస్తున్నామన్నారు. అంతేకాకుండా, పాఠశాలలు, కళాశాలల్లో చురుకుగా ఉన్న విద్యార్థినులు, ఉపాధ్యాయులతో శక్తి వారియర్ గ్రూపులను ఏర్పాటు చేస్తున్నామని, గ్రూపులో యాక్టివ్ గా ఉండే విద్యార్థిని లీడ్ వారియర్ గా నియమిస్తూ మహిళలు, విద్యార్థినులపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికడుతున్నామన్నారు. సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ను నేర్పించేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రతీ మండలంలోని స్కూల్స్ ను, కాలేజ్ లను సందర్శించి, శిక్షణ ఇచ్చే విధంగా ప్రణాళికతో షెడ్యూల్ ను రూపొందించామన్నారు. ఈ ప్రణాళికను అమలు చేయుటలో భాగంగా శార్వాణి పోలీసు వెల్ఫేర్ పాఠశాలలో సెల్ఫ్ డిఫెన్సు టెక్నిక్ శిక్షణను ప్రారంభించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమ ప్రారంభ వేడుకల్లో అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, ఆర్ఐ ఎన్.గోపాలనాయుడు, పాఠశాల హెచ్.ఎం.సంధ్య, ఆర్.ఎస్.ఐలు ప్రసాదరావు, రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పి4 కార్యక్రమం లో ప్రవీణ్ భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషం - ఎమ్మెల్యే ఇంటూరి...

- ఆర్థికంగా స్థిరపడిన ప్రతి ఒక్కరూ పి4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలనిఎమ్మెల్యే పిలుపు.
- పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశమే పి4 ( పబ్లిక్ - ప్రైవేట్ - పీపుల్ పార్టనర్ షిప్ )





**కందుకూరు, కలంకౌంటర్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో, పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ భాగస్వామ్యం) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.. అట్టడుగున కుటుంబాలను పైకి తీసుకురావడం పి 4 ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా కందుకూరు పట్టణానికి చెందిన కాకుమాని ప్రవీణ్ కుమార్ 5 మంది నిరుపేదలకు 2000/-ల ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొంతమంది పేదలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నప్పటికీ కొన్ని ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. ఈ పిలుపునకు స్పందించిన కాకుమాను ప్రవీణ్ కుమార్ 5గురు పేదలకు ఒక సంవత్సరం పాటు ప్రతినెల ఆర్థిక సాయం అందించడం శుభ పరిణామం అని అన్నారు. నియోజకవర్గంలో ఆర్థికంగా స్థిరపడిన ప్రతి ఒక్కరూ, విదేశాలలో ఉండే ఎన్నారైలు పి4 కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపుతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనల మేరకు తన పెళ్లిరోజు సందర్భంగా డబ్బులు వృధా చేయకుండా పేదలకు ఒక సంవత్సరం పాటు ప్రతినెల సాయం అందజేస్తానని తెలిపారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి, కాకుమాని ప్రవీణ్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ పి4 కార్యక్రమంలో భాగస్వాములైన కాకుమాని ప్రవీణ్ ను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్, చక్కా వెంకట కేశవరావు, కోటా కిషోర్ బాబు, కంకణాల వెంకటేశ్వర్లు, కోట వెంకట నరసింహం, కొత్తూరి సుధాకర్ రావు, ఇస్కాల మధు,ఇన్నమూరి శీను, ఓరుగంటి శివశంకర్, కొత్త నరేంద్ర, ముమ్మిడిశెట్టి శ్రీనివాసులు, రవ్వా శ్రీనివాసులు, కోట వెంకటేశ్వర్లు, వేమూరి సుధాకర్, మురారి శెట్టి వెంకటేశ్వర్లు తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం - బొబ్బా గోవర్ధన్




**మోపిదేవి,కలంకౌంటర్** : మండల పరిధిలోని కోక్కిలిగడ్డ కొత్తపాలెం , పెదప్రోలు గ్రామ పంచాయతీలో, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మంగళవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ నేతలు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం గత ఏడాదిలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బ గోవర్ధన్ తెలుగుదేశం పార్టీ మోపిదేవి మండలం అధ్యక్షులు నడకుదుటి జనార్దన్ రావు, రాష్ట్ర తెలుగు యువత నాయకులు రావిరత్నగిరి, ఏఎంసి డైరెక్టర్ మాతంగి వెంకటేశ్వరమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షులు నాదెళ్ల రాజేష్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాదెళ్ల శరత్చంద్ర బుజ్జి, బాల కోటేశ్వరరావు బల్లా ప్రసాద్ తెలుగు యువత నాయకులు మేడికొండ విజయ్, ఠాగూర్ , తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కలంకౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
కలంకౌంటర్ దినపత్రిక లో
యాడ్స్ కోసం
సంప్రదించండి..
సెల్ : 9346935672

# శ్రీవారికి ఆస్తి విరాళం

- స్వర్గీయ భాస్కర్ రావు స్ఫూర్తితో తమ ఇంటిని టీటీడీకి విరాళంగా ఇచ్చిన దంపతులు



**తిరుమల,కలంకౌంటర్** : హైదరాబాద్ మల్కాజ్ గిరిలోని వసంతపురి కాలనీకి చెందిన టి.సునీత దేవి, టి.కనక దుర్గ ప్రసాద్ దంపతులు రూ.18.75 లక్షల విలువైన 250 చదరపు గజాల గల తమ ఇంటిని మంగళవారం శ్రీవారికి విరాళంగా అందించారు. హైదరాబాద్ కు చెందిన మాజీ ఐఆర్ఎస్ అధికారి స్వర్గీయ భాస్కర్ రావు ఇటీవల తన మరణానంతరం వీలునామా ద్వారా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారికి రూ.3 కోట్లు విలువైన ఇంటిని, రూ.66 లక్షల బ్యాంకులోని ఫిక్సిడ్ డిపాజిట్లను టీటీడీకి విరాళంగా ఇవ్వడం విదితమే. భాస్కర్ రావు స్ఫూర్తితో టి.సునీత దేవి, టి.కనక దుర్గ ప్రసాద్ దంపతులు తమకు సంతానం లేకపోవడంతో తమ తదనంతరం తమ ఆస్తి శ్రీవారికి చెందేలా వీలునామా రాసి స్వామివారిపై అపారమైన భక్తిని చాటుకున్నారు. ఆస్తికి సంబంధించిన పత్రాలను మంగళవారం తిరుమలలోని అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారిపై అపారమైన భక్తితో తమ ఇంటిని విరాళంగా ఇవ్వడం ఇతర భక్తులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని దాతలను అదనపు ఈవో అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ





**కందుకూరు, కలంకౌంటర్** : చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం అనే నినాదంతో మేక్ ఏ చేంజ్ సొసైటీ కందుకూరు వారి సహకారంతో మంగళవారం కందుకూరు మండలం వెంకటాద్రిపాలెం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకములు,పలకలు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ వారు కూలింగ్ వాటర్ క్యాన్ ను అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ 1 అజయ్ బాబు, ఎంఈఓ 2 సుబ్బారెడ్డి, డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మేక్ ఏ చేంజ్ సొసైటీ ద్వారా ఎన్నో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వారికి అవసరమైన విద్యాసామాగ్రిని వారి సంస్థ ద్వారా అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నారని,ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు పలకలు విద్యా సామాగ్రిని అందజేయటం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు. ఇలాగే మేక్ ఏ చేంజ్ సొసైటీ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని వారిని అభినందించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు, తదితరులు విద్యార్థులనుదేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేక్ ఏ చేంజ్ సొసైటీ సభ్యులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, పెన్ పవర్ జర్నలిస్టు సుధీర్,పాఠశాల చైర్మన్ కాకుమాని శ్రీనివాసులు,గ్రామ పెద్దలు మేకల వెంకటేశ్వర్లు, ఘట్టమనేని శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పరమానందం,వెంకటరావు, శాంత కుమారి,ప్రమీల, హరిత తదితరులు పాల్గొన్నారు.

# మంచి నీటి పైప్ లైన్ కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కి ధన్యవాదాలు..



**కందుకూరు,కలంకౌంటర్** : శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో పట్టణంలోని 6వ వార్డులోనీ లుంబినివనం ప్రాంతంలో సుపరిపాలనలో తొలి ఏడాది కార్యక్రమంలో భాగంగా పార్టీ నేతలు కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ తొలి సంవత్సరంలో కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమాన్ని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న స్థానికులు మంచి నీటి పైపు లైన్ కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు షేక్ మున్నా,నియోజకవర్గ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, పట్టణ టిడిపి ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ బాషా,వార్డు ప్రధాన కార్యదర్శి జంగాల మాలాద్రి, సునీల్,తదితరులు పాల్గొన్నారు.


# దసరా ఉత్సవాల విజయవంతానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం

- భక్తులకు మధురానుభూతి కలిగించేలా ఈ ఏడాది దసరా ఉత్సవాలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు

**విజయవాడ, కలంకౌంటర్** : ఇంద్రకీలాద్రిపై గతేడాది దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు విజయవంతాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరింత మిన్నగా సామాన్య భక్తులకు తొలి ప్రాధాన్యతనిస్తూ ప్రణాళిక ప్రకారం భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సాంకేతికత, ఏఐ టూల్స్ అనుసంధానంతో భక్తులకు మధురానుభూతి కలిగించేలా ఈ ఏడాది దసరా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబులు తెలిపారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు 11 రోజులపాటు జరగనున్న దసరా ఉత్సవాలపై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్లో సమన్వయ శాఖల అధికారుల సమావేశం జరిగింది. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల ఆలయ ఈవో వీకే శీనానాయక్ తదితరులు హాజరైన సమావేశంలో రెవెన్యూ, దేవాదాయ, పోలీస్, వీఎంసీ, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్యం, విద్యుత్, రవాణా, ఆర్ అండ్ బీ, సమాచార, పౌర సంబంధాలు తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ప్రత్యేక పూజలు, ఉత్సవాలు, అమ్మవారి అలంకరణలు, భక్తుల క్యూలైన్లు, బ్యారికేడింగ్, ఆన్లైన్, కరెంట్ బుకింగ్ కౌంటర్లు, పార్కింగ్, మంచి నీటి సరఫరా, పారిశుద్ధ్యం, ఘాట్ల వద్ద షవర్ల ఏర్పాటు, భద్రతా వ్యవస్థ, ప్రసాదాల తయారీ, పంపిణీ, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్, వైద్య శిబిరాలు, పాస్ల జారీ, సూచిక బోర్డుల ఏర్పాటు తదితరాలపై చర్చించి.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ ఏటా దసరా ఉత్సవాలకు విజయవాడ వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోందని.. ఈ ఏడాది రోజుకు దాదాపు లక్ష మంది భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చే అవకాశముందని.. అదేవిధంగా మూలా నక్షత్రం రోజున దాదాపు 1,50,000 నుంచి రెండు లక్షల వరకు భక్తులు రావొచ్చన్నారు.

# లాజిస్టిక్ కారిడార్ గా కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం


## -సింగపూర్ లోని జురాంగ్ పెట్రోకెమికల్ ఐల్యాండ్ సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**సింగపూర్,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలోని కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం పోర్టులను కలుపుతూ పారిశ్రామిక-లాజిస్టిక్ కారిడార్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ పోర్టులను అనుసంధానంతో పాటు, పోర్టులకు సమీపాన ప్రపంచశ్రేణి చమురు రిఫైనరీ ఏర్పాటు కానుందని సీఎం అన్నారు. సింగపూర్ లో మూడో రోజు పర్యటనలో భాగంగా ప్రతిష్టాత్మక జురాంగ్ పెట్రో కెమికల్ ఐ ల్యాండ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రుల బృందం సందర్శించింది. జురాంగ్ ఐల్యాండ్ లో సింగపూర్ సృష్టించిన సమీకృత పారిశ్రామిక ప్రాజెక్టు సహా ఇతర మౌలిక సదుపాయాలను ముఖ్యమంత్రి బృందం పరిశీలించింది. సముద్రాన్ని పూడ్చి నిర్మించిన దీవిలో సమీకృత పెట్రోకెమికల్ ప్లాంట్, ఇంధన కేంద్రాన్ని సింగపూర్ ఏర్పాటు చేసింది. పెట్రో కెమికల్ ఐ ల్యాండ్ సందర్శనకు వచ్చిన ముఖ్యమంత్రి బృందానికి సుర్బానా జురాంగ్ డిప్యూటీ డైరెక్టర్ టియో ఎంగ్ కియాట్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆండీలీ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి జురాంగ్ పెట్రో కెమికల్ కేంద్రాన్ని చూపించారు. వ్యూహాత్మకంగా ఈ కేంద్రం ఎంత కీలకమైన సేవల్ని అందిస్తోందన్న అంశాలను సీఎంకు వివరించారు. ఈ కేంద్రం ఏర్పాటు కోసం చేసిన ప్రణాళి కల్ని , వివిధ యుటిలిటీ మోడల్స్ తో పాటు లాజిస్టిక్స్ మౌలిక సదు-పాయాలను ముఖ్యమంత్రికి చూపారు. పెట్రోకెమికల్ కేంద్రంలో ముడి చమురు ప్రాసెసింగ్ ప్రక్రియతో పాటు ఇతర ఉత్పత్తులైన పాలిమర్లు, ఇంధనాలు, స్పెషాలిటీ కెమికల్స్ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రులకు వివరించారు. మొత్తం 3 వేల హెక్టార్ల సముద్రాన్ని భూమిగా మార్చి అంతర్జాతీయ ప్రమాణాలతో పెట్రో కెమికల్ హబ్ ను ఏర్పాటు చేసినట్టు జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్ అధికారులు తెలిపారు. ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును నిర్మించినట్టు వివరించారు. ఈ భారీ ప్రాజెక్టులో వ్యర్ధాల నిర్వహణ ప్లాంట్ తో పాటు సమీకృత భద్రతా వ్యవస్థలను కూడా ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. మరోవైపు ఏపీ పారిశ్రామిక ప్రగతిలో సింగపూర్ కంపెనీలు కూడా గ్లోబల్ పార్టనర్లుగా కలసి రావాలని ముఖ్యమంత్రి కోరారు. ముఖ్యమంత్రితో జురాంగ్ పెట్రోకెమికల్ ఐల్యాండ్ ను మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్, ఏపీ ఉన్నతాధికారులు కూడా సందర్శించారు.

# జాతిపిత విగ్రహం ఆవిష్కరించిన సి హెచ్ ఆర్








**గణపవరం( ప. గో. జిల్లా),కలంకౌంటర్ :** అర్ధవరం ఆర్యవైశ్య సంగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మహాత్మా గాంధీ విగ్రహాన్ని ప్రారంభించిన ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభుని మురళీమోహన్ ,పుచ్చ పులుసు గోవింద్ , నారాయణ సురేష్ , వంకాయల రామారావు ,హై స్కూల్ హెడ్మాస్టర్ , టీచర్స్, స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ మెయిన్ పార్క్ లో దాతలు ఇచ్చిన మహిళల జిమ్ ని ప్రారంభించండి

## – లంకిశెట్టి వనజ 15వ వార్డు మాజీ కౌన్సిలర్

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం నగర కార్పొరేషన్ మెయిన్ పార్కులో హైదరాబాద్ దివిస్ లాబరేటరీ వారు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన మహిళా జిమ్ ను తక్షణమే ప్రారంభించాలని 15 డివిజన్ మాజీ కౌన్సిలర్, మున్సిపల్ మాజీ ఉప ప్రతిపక్ష నాయకురాలు లంకిశెట్టి వనజ డిమాండ్ చేశారు. మంగళవారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చిన అధికారులు, పాలకవర్గం స్పందించకపోవడం అత్యంత సోచనీయమని వనజ విమర్శించారు. లక్షల రూపాయలతో దాతలు ముందుకు వస్తే తక్షణమే స్వాగతించవలసిన అధికారులు నిమ్మకు నీరత్నట్లుగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. పార్కుకి వచ్చే సందర్శకులు విమర్శలు అధికారులు వినపడటం లేదా అని వనజ ప్రశ్నించారు. మచిలీపట్నం పాలకవర్గం రాజీనామా చేయటం ఉత్తమ మార్గం అని ఆమె అన్నారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య భవనానికి యూనియన్ బ్యాంకు వారు 40 కోట్ల రూపాయలు ఇస్తామంటే స్పందించని మచిలీపట్నం పాలకవర్గం, దివిస్ లాబరేటరీ వారు లక్షల రూపాయలతో జిమ్ము నిర్మించి ఇస్తే ప్రారంభించలేని పాలకవర్గం ఎందుకు అని ఆమె ప్రశ్నించారు. స్థానిక కోనేరు సెంటర్ లో మహిళలు కు టాయిలెట్లు ఏర్పాటు చేయాలని సుదీర్ఘంగా ఉన్న సమస్యను పరిష్కరించడంలో పాలకవర్గం విఫలమైందని ఆమె అన్నారు. గత పది సంవత్సరాలుగా మచిలీపట్నంలో రోజు విడిచి రోజు కేవలం అరగంట మంచినీరు ఇవ్వటం వలన మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు. పెరిగిన జనాభా దృష్ట్యా మచిలీపట్నానికి మరో అదనపు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను 100 ఎకరాలలో ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి మరియు మచిలీపట్నం ప్రధాన మున్సిపల్ పార్కులోని మహిళల జిమ్ ని ప్రారంభించడానికి నగర కార్పొరేషన్ ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని తగిన ఆదేశాలు ఇవ్వాలని లంకిశెట్టి వనజ కోరారు. జిమ్ములో బిగించిన సామాగ్రి ఎండకు ఎండి వానకు తడిసి ప్రారంభం కాకముందే పాడైపోయే ప్రమాదం ఉందని, తక్షణమే మహిళా జిమ్ కి షెడ్ కూడా ఏర్పాటు చేయాలని వనజ నగర కమీషనర్ ని కోరారు.

# ఆగస్టు 25 నుండి వారం రోజుల పాటు స్మార్టు రేషన్ కార్డుల పంపిణీ

- దీపం-2 పదకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నాము
- రాష్ట్ర ఆహార &పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి, కలంకౌంటర్ :** వచ్చే నెల 25 నుండి 31 వ తేదీ వరకూ వారం రోజుల పాటు స్మార్టు రేషన్ కార్డులను పంపిణీ చేయున్నామని రాష్ట్ర ఆహార & పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ స్మార్టు రేషన్ కార్డులను రాష్ట్రంలోని 1,45,97,486 మందికి ఉచితంగా పంపిణీ చేయబోతున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోను స్థానిక శాసన సభ్యులు, జిల్లా స్థాయిలో మంత్రులు మరియు రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో సభలు నిర్వహించి ఈ స్మార్టు కార్డులను పంపిణీ చేయనున్నామన్నారు. దేశంలోనే ప్రప్రథమంగా 96.05 శాతం మేర రేషన్ కార్డుల కెవైసి ని పూర్తి చేసి దేశంలోనే రాష్ట్ర ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. ఐదు సంవత్సరాల్లోపు, 80 సంవత్సరాలు పైబడిన మొత్తం 11,47,132 మంది కెవైసి చేయాల్సిన పనిలేదన్నారు. రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులకు రాష్ట్ర వ్యాప్తంగా 16,08,612 దరఖాస్తులు రాగా వాటిలో 15,32,758 దరఖాస్తులను సానుకూలంగా పరిష్కరించడం జరిగిందని, కేవలం 4.72 శాతం దరఖాస్తులను మాత్రమే తిరస్కరించడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా నూతనంగా 9,87,644 మంది తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందని, వీరితో కలుపుకుని లబ్ధిదారుల సంఖ్య 4,29,79,897 కు చేరుకోవడం జరిగిందన్నారు. వీరిలో 2,68,23,200 మందికి కేంద్ర ప్రభుత్వం, 1,61,56,697 మందికి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. తద్వారా రాష్ట్రంలో రైస్ కార్డుల సంఖ్య 1,45,97,486 కు చేరుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న పాత రేషన్ కార్డుల విదానాన్ని డిజిటలైజ్ చేసి స్మార్టు రేషన్ కార్డులు జారీచేసేందుకు ప్రభుత్వం ఎంతో కసరత్తు చేయడం జరిగిందన్నారు. భద్రత, జవాబుదారితనం, పారదర్శకతతో కూడిన విధంగా డెబిట్, క్రెడిట్ కార్డు తరహాలో ఈ స్మార్టు కార్డులను రూపొందించామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు మరియు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాన్ సూచనల మేరకు స్మార్టు రేషన్ కార్డులపై రాజకీయ నాయుకుల ఫొటోలు ఏ మాత్రం లేకుండా కుంటుంబ పెద్ద యొక్క ఫొటోతో పాటు సభ్యులు పేర్లు అన్ని ఆ కార్డులో పొందుపర్చడం జరిగిందన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా డైనమిక్ కీ రిజిస్టరుతోని అనుసందానం చేయడం జరిగిందని, తద్వారా ట్రాన్జాక్షన్ జరుగగానే సెంట్రల్ ఆఫీసులో నమోదు అయ్యే విధంగా ఈ కార్డును రూపొందించామన్నారు. ఈ క్యూఆర్ కోడ్ స్మార్టు కార్డులు అమల్లోకి వచ్చిన తదుపరి రాష్ట్ర వ్యాప్తంగానున్న 26,796 రేషన్ షాపుల్లో ప్రతి నెలా 1 నుండి 15 వ తేదీ వరకు ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు మరియు సాయంత్రం 4.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు రేషన్ సరుకులు పంపణీ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అయి తే 65 సంవత్సరాలు పైబడిన వృద్దులకు, ప్రభుత్వం పింఛన్లు పొందే దివ్యాంగులకు 26 నుండి 30 వ తేదీ వరకు వారి ఇంటి వద్దే రేషన్ సరుకులను గత మూడు మాసాల నుండి పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. ఏఎస్ఆర్ జిల్లాలో కొన్ని సమ-స్యలు ఉన్నాయని తానే స్వయంగా ఆ జిల్లాలో పర్యటించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నూతన స్మార్టు రేషన్ కార్డులను లబ్దిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**దీపం-2 పదకం విజయవంతంగా అమలు..** గత ఏడాది నవంబరులో జరిగిన దీపావళి నుండి ప్రారంభించిన దీపం-2 పథకం విజయవంతంగా అమలు చేయడం జరుగుచున్నదన్నారు. మొదటి విడతలో 97.59 లక్షల గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీచేసి రూ.764 కోట్ల రాయితీ సొమ్మును లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి జమచేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుండి ప్రారంభమైన రెండో విడతలో ఇప్పటి వరకూ 93.46 లక్షల గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీచేసి రూ.747 కోట్ల రాయితీ సొమ్మును లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి జమచేయడం జరిగిందన్నారు. మరో రూ.35 కోట్లు అడ్వాన్సుగా ఆయిల్ కంపెనీల వద్దే ఉన్నట్లు తెలిపారు. రెండో విడత క్రింద ఇంకా సిలిండర్లు పొందనివారంతా ఈ నెలాఖరులోపు పొందాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు రాయితీ సొమ్మును నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి జమచేసే ప్రక్రియను ప్రారంభించేందుకై ఎన్.టి.ఆర్., కృష్ణా జిల్లాల్లో పైలెట్ ప్రాజక్టును అమలు చేయడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో దాదాపు 4,281 మంది లబ్దిదారులను గుర్తించి, నేరుగా వారి స్మార్టు ఫోన్ నుండే గ్యాస్ ఏజన్సీలకు చెల్లింపు జరిగే విధంగా పంజాబ్ నేషన్ బ్యాంక్ డిజిటల్ వాలెట్ విధానాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకూ 1,384 మంది ఈ విదానాన్ని ఉపయోగించుకున్నారని, 2,580 మంది సంబందిత యాప్ ను డౌన్లోడ్ చేసుకోవడం జరిగిందన్నారు. మూడో విడత కూడా పూర్తి అయిన తదుపరి ఈ విధానాన్ని పూర్తి స్థాయిలో అమలు పర్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇంత భారీ మొత్తంలో లావాదేవీలు నిర్వహిస్తున్నప్పటికీ ఇప్పటి వరకూ కేవలం 4,516 ట్రాన్జాక్షన్లు మాత్రమే ఫెయిల్ అయ్యాయని, మరో 86 వేల నాన్ ట్రాన్సఫర్బుల్ ఖాతాలను గుర్తించడమైందన్నారు. సంబందిత లబ్దిదారులు అందరూ వారి బ్యాంకు ఖాతా నెంబర్లు, ఫోన్ నెంబర్లను ఒకసారి చెక్ చేసుకోవాలన మంత్రి కోరారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com